ప్రజా వెలుగు
E-DIGITAL NEWS

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్.పి

తుళ్లూరు మండలం వెంకటపాలెంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పరిశీలించారు. వెంకటపాలెంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా అటల్ స్మృతి వనంను ప్రారంభించనున్నారు. స్మృతి వనంలో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్ర శేఖర్, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.ఎ అదనపు కమిషనర్ భరత్ తేజ, అదనపు ఎస్పీలు హనుమంతు, ఏ.టి.వి రవి కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, రహదారులు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, తహసిల్దార్ హరి బాబు, సి.పి.డి.సి.ఎల్ పర్యవేక్షక ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేళ చంద్రబాబు గుడ్ న్యూస్..

రాష్ట్రంలోని పాస్టర్లకు నెలవారీగా అందించే గౌరవ వేతనాల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఏపీ సీఎం చంద్రబాబు గౌరవ వేతనాల విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి పాస్టర్ లకు గౌరవ వేతనం అందించారు. సెమీ క్రిస్మస్ రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినట్టుగానే, డిసెంబర్ 24వ తేదీ సాయంత్రం లోపే గౌరవ వేతనాలు



చెల్లించామని ప్రభుత్వం స్పష్టం చేసింది.రూ.50.50 కోట్లకు పైగా నిధుల

విడుదల రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనాల కోసం రూ. 50.50 కోట్లకు పైగా నిధులను నేడు విడుదల చేశారు. ఈ నిధులు నేరుగా పాస్టర్ల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. 2024 డిసెంబర్ నెల నుంచి 2025 నవంబర్ వరకు మొత్తం 12 నెలలకు సంబంధించిన గౌరవ వేతనాలను నేడు ఒకేసారి ప్రభుత్వం చెల్లించింది. పాస్టర్ కు నెలకు 5వేల చొప్పున, సంవత్సరానికి 60వేలు ఈ పథకం కింద ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ. 5,000 చొప్పున, వార్షికంగా రూ. 60,000 అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు విడుదల కావడంతో పాస్టర్లలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి పండుగకు ముందు ఇది వారికి గిఫ్ట్ అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.. క్రిస్మస్ పండుగకు ముందే ఈ నిధులు జమ కావడం పాస్టర్లకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది.

# రుషికొండ పైన మళ్ళీ నిర్మాణాలు- కీలక ప్రతిపాదనలు



రుషికొండ భవనాల పైన కీలక మంత్రాంగం సాగుతోంది. ఈ భవనాల వినియోగం పైన పలు రకాల ప్రతిపాదనలు చర్చకు వచ్చాయి. ఆతిథ్య రంగానికి చెందిన ప్రముఖులు తమ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచారు. తమ అభిప్రాయాలను వెల్లడించారు. కొంత మంది నిర్వహణకు ముందుకు వస్తూ.. తమ డిమాండ్లను వివరించారు. దీని పైన ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వానికి వచ్చిన ప్రతిపాదనల పైన చర్చించింది. కీలక అంశాలను వెల్లడించింది. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ ఈరోజు (బుధవారం) జరిగింది. సమావేశంలో చర్చించిన అంశాలను ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు తెలిపారు. కానీ, కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. కాగా.. రుషికొండ

నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుందుకు అనుకూలంగా ఉందని వివరించారు.కాగా.. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. కందుల దుర్గేశ్ సైతం స్పందించారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వైబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి దుర్గేశ్ వెల్లడించారు. ఈ నెల 29న జరిగే మంత్రివర్గ సమావేశంలో రుషికొండ భవనాల పైన చర్చించి.. నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఈ ఏడాది టాప్ పొలిటిషియన్ ఆయనే..!

ఏపీలో గతేడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ పరిణామాల్లో పెనుమార్పులు వచ్చాయి. ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైఎస్ జగన్ ను కాదని ప్రజలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీతో కూడిన ఎన్డీయే కూటమిని గెలిపించారు. ఆ తర్వాత పాలన మొదలుపెట్టిన ఎన్డీయే ఏడాదిన్నర పూర్తి చేసుకుంది. అయితే ఈ ఏడాదిన్నరలో చాలా లెక్కలు మారిపోయాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, విపక్ష నేతగా వైఎస్ జగన్ అంచనాల మేరకు రాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రజల తీర్పు ఎలా ఉందో ఓసారి చూద్దాం.కూటమి సర్కార్ ఏడాదిన్నర పాలన సందర్భంగా పలు సర్వేలు, గణాంకాలు వెలువడుతూనే ఉన్నాయి. అలాగే విపక్ష వైసీపీ అధినేత జగన్ పనితీరుపైనా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అయితే డిజిటల్ విభాగంలో అంటే ఇంటర్నెట్ లో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి యూజర్లు ఎక్కువగా సెర్చ్ చేసిన రాజకీయ నేతల జాబితా ఓసారి గమనిస్తే ప్రజల్లో ఆదరణ ఎవరికి ఎలా ఉందో అర్థమవుతోంది. ఇందులో ప్రధానంగా గూగుల్ సెర్చ్ లో చంద్రబాబు, జగన్, లోకేష్, పవన్ లను జనం ఎక్కువగా సెర్చ్ చేశారు.అయితే సీఎంగా ఉన్న చంద్రబాబు, విపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ కంటే డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ కోసమే గూగుల్ లో ఎక్కువగా యూజర్లు ఈ ఏడాది సెర్చ్ చేశారని తెలుస్తోంది. గూగుల్ ఈ ఏడాది ట్రెండ్స్, ప్రజాభిప్రాయం ఆధారంగా నేతల ఆదరణ ఎలా ఉందో వెల్లడించింది. ఇందులో పవన్ కళ్యాణ్ టాప్ లో నిలిచారు. ఆ తర్వాత స్థానంలో చంద్రబాబు, జగన్, లోకేష్ ఉన్నారు. ఈ లెక్కన చూస్తే పవన్ కళ్యాణ్ ఈ ఏడాది టాప్ పొలిటిషియన్ గా జనం మద్దతు ఎవరికి లభించిందో తెలుస్తోంది.పవన్ కళ్యాణ్ ను యూజర్లు తన శాఖలకు సంబంధించిన అంశాలతో పాటు సనాతన ధర్మం, వారాహి డిక్లరేషన్, ఓజీ సినిమా విషయాల్లో ఎక్కువగా సెర్చ్ చేశారని గూగుల్ చెబుతోంది. అలాగే చంద్రబాబును రాష్ట్ర పాలన, కొత్త పెట్టుబడులు, వికసిత్ ఆంధ్రప్రదేశ్ వంటి అంశాల్లో



ఎక్కువగా సెర్చ్ చేసినట్లు తెలిపింది. వైఎస్ జగన్ ను విపక్ష నేత పాత్ర, కేసులు, ప్రభుత్వంపై విమర్శలు వంటి అంశాల్లో ఎక్కువగా సెర్చ్ చేశారు. చివరిగా లోకేష్ ను ప్రపంచ టెక్ దిగ్గజాలను ఏపీకి తీసుకురావడం, యువత కోసం ఆయన చేపడుతున్న స్కిల్ రోడ్ మ్యాప్ వంటి అంశాల్లో సెర్చ్ చేశారు.

# వెంగళాయపాలెం చెరువు అభివృద్ధి పనులు పరిశీలించిన

కేంద్ర మంత్రి డా. పేమ్మసాని చంద్రశేఖర్ శనివారం వెంగళాయపాలెం గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పజా ప్రతినిధులు, అధికారులతో పాటు గ్రామ పెద్దలు హాజరయ్యారు. చెరువుని పునరుద్ధరించి, ప్రజలకు వ్యాయామం, వినోదం, విహారానికి అనుకూలంగా తీర్చిదిద్దుతున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు ప్రశాంతంగా సాయంకాల వేళల్లో విహరించడానికి వాకింగ్ ట్రాక్, పచ్చదనం, పిల్లల ఆట స్థలాల వంటి ఏర్పాట్లను చేర్చారు ఈ సందర్భంగా జాతీయ వాటర్ షెడ్ సదస్సు మహోత్సవ స్థలాన్ని మంత్రి పేమ్మసాని పరిశీలించారు.



# పవన్ ఎందుకు వెనుకాడుతున్నారు





డిప్యూటీ సీఎం పవన్ వరుసగా వైసీపీ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. హెచ్చరికలు చేస్తూ.. తిరిగి వైసీపీ అధికారంలోకి రాదని పదే పదే చెబుతున్నారు. కాగా, పవన్ వ్యాఖ్యల పైన వైసీపీ కీలక నేత బొత్సా సత్యనారాయణ స్పందించారు. ఘాటు వ్యాఖ్యలు చేసారు. డిప్యూటీ సీఎం పవన్ భాష ఏ మాత్రం బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పైన కూటమి నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని.. ప్రజల్లోకి వెళ్తే వారికే వాస్తవం తెలుస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అటక ఎక్కేసిందని వ్యాఖ్యానించారు. ఈ పథకం డిప్యూటీ సీఎం పవన్ శాఖలోకి వస్తుందని.. కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కు పేదలు అవసరం లేదని విమర్శించారు. ప్రశ్నించటానికే పార్టీ పెట్టాను అని పవన్ చెప్పారని.. ఇప్పుడు ఎందుకు ప్రశ్నించటం లేదని బొత్సా నిలదీసారు. గెలుపు, ఓటములు సహజమని చెప్పిన బొత్సా.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతే అని విమర్శ లు గుప్పించారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా యూరియా కొరత లేదని.. ఏపీలో ఎందుకు ఈ సమస్య వచ్చిందని ప్రశ్నించారు. గోదావరి జిల్లాల్లో ఎక్కడా చూసినా పేకాట క్లబ్బులు, సీ పోర్టుల్లో అక్రమ రవాణా జరుగుతుంటే.. చర్యలు ఎందుకు తీసుకోవటం లేదో పవన్ చెప్పాలని డిమాండ్ చేసారు. పెద్ద ఎత్తున అప్పులు చేసిన ఈ ప్రభుత్వం ఆ డబ్బు ఏం చేసారంటే సమాధానం ఇవ్వటం లేదని మండిపడ్డారు. భూ కేటాయింపుల పైన న్యాయ పోరాటం చేస్తున్నామని చెప్పారు. 15వ ఆర్ధిక నిధుల వినియోగానికి బ్రేకులు పడ్డాయన్నారు. డిప్యూటీ సీఎంకు ఆ విషయం తెలుసా అని ప్రశ్నించారు. పవన్ కు మాటలు ఎక్కువ... చేతలు తక్కువ అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.

# ఈ నెల 24,న మహ్మద్ రఫీ మ్యూజికల్ నైట్!....

- ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఎం పవర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహణ
- విజ్ఞాన మందిరంలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభం
- పద్మశ్రీ మొహ్మద్ రఫీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్నామన్న ఎమ్మెల్యే నసీర్
- ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని వెల్లడి

గుంటూరు:-భారతీయ సినీ సంగీత ప్రపంచంలో అమర గాయకుడిగా పేరుగాంచిన పద్మశ్రీ మహ్మద్ రఫీ జయంతి సందర్భంగా ఈ నెల 24వ తేదీన గుంటూరులోని విజ్ఞాన మందిరంలో గ్రాండ్ మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నట్లు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక విజ్ఞాన మందిరంలో శుక్రవారం ఎమ్మెల్యే నసీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా అన్ని విభాగాల్లో పాటలు పాడి అలరించిన మహ్మద్ రఫీ జీవితం చిరస్మరణీయమని చెప్పారు. ఆయన ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గుంటూరు నగరంలోని ఎం పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.




24వ తేదీన సాయంత్రి 6 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. మహ్మద్ రఫీ కేవలం సినీ రంగానికి సంబంధించినవే కాకుండా స్ఫూర్తిదాయకమైన ఇస్లామిక్, సిక్కులు, ఇతర మతాలకు సంబంధించిన గీతాలను సైతం ఆలపించారని గుర్తు చేశారు. హిందుస్తానీ శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించిన మహ్మద్ రఫీ 1941లో 'గుల్ బలోచ్' అనే పంజాబీ సినిమాతో తన ప్రస్థానాన్ని ప్రారంభించి తెలుగులోనూ అత్యద్భుతమైన గీతాలతో ప్రజల హృదయాల్లో స్థిరస్థానం ఏర్పరచుకున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. అన్న నందమూరి తారక రామారావు సినిమాల్లో రఫీ పాడిన పాటలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు. దేశ వ్యాప్తంగా 17 వేల భాషల్లో వేల సంఖ్యలో పాటలు పాడారన్నారు. పద్మశ్రీతోపాటు ఉత్తమ నేపథ్య గాయకుడిగా ఆరు సార్లు ఫిలింఫేర్ అవార్డులను పొందారని తెలిపారు.

# గుంటూరులో ట్రాఫిక్ నిబంధనలపై భారీ అవగాహన ర్యాలీ

గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గారి ఆదేశాల మేరకు మరియు ట్రాఫిక్ డి.ఎస్.పి శ్రీ, బెల్లం శ్రీనివాసరావు గారి సూచనల ప్రకారం, ఈరోజు నగరంలో ట్రాఫిక్ అవగాహన సదస్సు మరియు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈస్ట్ ట్రాఫిక్ సిఐ శ్రీ ఎ. అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

**ర్యాలీ వివరాలు:**

ఈ అవగాహన ర్యాలీ స్థానిక ఇన్ గేట్ వద్ద ప్రారంభమై, ఎన్.టి.ఆర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

సిఐ ఎ. అశోక్ కుమార్ గారి ప్రసంగం: ర్యాలీ అనంతరం ఈస్ట్ ట్రాఫిక్ సిఐ శ్రీ ఎ. అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు:.నిబంధనల అమలు: ప్రతి వాహనదారుడు రహదారిపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇది ప్రాణ రక్షణకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు: ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, రోడ్డుపై క్రమశిక్షణతో వాహనాలను నిలపాలని సూచించారు.

హెల్మెట్ మరియు సీట్ బెల్ట్: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని కోరారు.

పోలీసుల సహకారం: ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు మరియు డ్రైవర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు

లీగ్-4తో నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పండగ వాతావరణం రెండవ రోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్టు ల మధ్య నాలుగు మ్యాచ్‌లు ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి రూ మూడు వేల నగదు బహుమతి మంగళగిరి టౌన్, డిసెంబర్ 22: రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్-4 పోటీలు రెండో రోజు ఉత్సా హంగా జరిగాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్ల మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగాయి.అంబేద్కర్ లెవెన్స్ ఈమని వర్సెస్ పీసీ లయన్స్ కాజ మధ్య జరిగిన మ్యాచ్‌లో పీసీ లయన్స్ కాజ జట్టు గెలుపొందింది. లెవెన్ తందర్స్ వర్సెస్ సాయి సీసీ లెవెన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో లెవెన్ తండర్స్, కొత్తపేట సూపర్ కింగ్స్ జట్ల గల్లీ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కొత్తపేట సూపర్ కింగ్స్, పవన్ సీసీ వర్సెస్ హనుమాన్ యూత్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పవన్ సీసీ జట్టు విజయం సాధించాయి. అన్ని మ్యాచ్‌లకు సామాజిక మాధ్యమాల ద్వారా స్కోర్ వివరాలను ఎప్పటికప్పుడు లైవ్‌లో అందిస్తున్నారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.మూడు వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రెండవ రోజు జరిగిన ఈ టోర్నమెంట్ లో మైనారిటీ సెల్ నాయకులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు,టీడీపీ నాయకులు,తెలుగు యువత నాయకులు క్రికెట్ పోటీలను పర్యవేక్షించారు.ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం




జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందించడం జరుగుతుంది

# ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక

ఏపీ ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు బిగ్ అప్డేట్ ఇచ్చింది. వారి కోసం కీలక నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి నుంచి గ్రామాల్లోనూ తమ ప్రతిష్ఠాత్మక పథకం అమలుకు నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు స్పష్టత ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 70 ప్రాంతాల్లో సంక్రాంతి వేళ ఈ నిర్ణయం అమలు దిశగా కసరత్తు కొనసాగుతోంది. దీని ద్వారా ఇప్పటి వరకు పట్టణ ప్రాంతానికే పరిమితం అయిన ఈ నిర్ణయం.. ఇక గ్రామాల్లోనూ అమలు కానుంది. దీంతో.. గతంలో ఇచ్చిన హామీ అమలు దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఏపీ ప్రజలకు ప్రభుత్వం సంక్రాంతి కానుక

ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల పై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న అన్న క్యాంటీన్లు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. అయితే సంక్రాంతి కానుకగా అన్న క్యాంటీన్లు గ్రామీణ ప్రజలకు కూడా అందుబాటులోకి రానున్నాయి. అన్న క్యాంటీన్లకు మంచి స్పందన వస్తోంది. అల్పాహారమైనా, భోజనమైనా ఇక్కడ రూ.5కే అందిస్తున్నారు. అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహారమైనా, మధ్యాహ్నం, రాత్రికి భోజనమైనా రూ.5కే ఇస్తున్నారు. కూటమి అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు, కొద్ది రోజుల్లోనే వారందరి ఆదరణను పొందాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నియోజక వర్గ, మండల కేంద్రాల్లో దాదాపు 70 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, వివిధ దశల్లో ఉన్న వీటి నిర్మాణాలు జనవరి 10లోగా పూర్తి చేయనున్నారు. జనవరి 13 నుంచి 15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణ ప్రాంతాల్లో సుమారు 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. 2 లక్షల మందికిపైగా ప్రజలు ప్రతి రోజు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. పూటకు రూ.5కే ఆహారాన్ని సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. పట్టణాలు, నగరాల్లో ప్రారంభించిన 205 క్యాంటీన్లలో ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు.




# క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సందర్భంగా వస్త్రాల పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్

గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రిస్మస్ మరియు నూతన సంవత్సర పండుగలను పురస్కరించుకుని, ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి కత్తెర హెనీ క్రిస్టినా గారు, శ్రీ కత్తెర సురేష్ కుమార్ గారు కలిసి జిల్లా ప్రజా పరిషత్ గుంటూరు కార్యాలయం నందు పనిచేస్తున్న ఆఫీసు సబ్‌ఆర్డినేట్ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గారు మరియు సురేష్ కుమార్ గారు సిబ్బందికి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు. వస్త్రాలు పొందిన సిబ్బంది తమను ఆదరించి గుర్తించిన నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం పండుగల ఆనందాన్ని పంచుతూ, పాలన మరియు సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలోపేతం చేసింది.

# తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యం ఎమ్మెల్యే గళ్ళా మాధవి!.....

- 19,22వ డివిజన్ల టీడీపీ నేతలతో ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



గుంటూరు వెస్ట్:-గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 19, 22వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. అలాగే స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలతో నిరంతరం అనుసంధానంలో ఉండాలని నాయకులు, కార్యకర్తలకు ఆమె సూచించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని డివిజన్ స్థాయి నుంచే పార్టీని మరింత పటిష్టం చేయాలని, ఐక్యతతో పనిచేస్తే విజయాన్ని సాధించడం ఖాయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కొమ్మినేని కోటేశ్వరరావు, కసుకుర్తి హనుమంతరావు, రాళ్ళబండి రామరాజు, చింతకాయల సాయి, తెలుకుట్ల హనుమాయమ్మ, అబ్దుల్ రహీం,చంద్రగిరి బాబు, మీనాక్షి,షేక్ నాగూర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో టై అండ్ డై పై ఉచిత శిక్షణ కార్యక్రమం!.....




ఏ.ఎన్.యు:- ఆచార్య నాగార్జునయూనివర్సిటీ ఆధ్వర్యంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది అని సిఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి. భబిత తెలిపారు. ఈ సందర్భంగా రూపొందించిన పోస్టర్ ను విసీ కార్యాలయంలో ఇన్చార్జ్ విసీ ఆచార్య కే. గంగాధర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా విసీ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధముగా కార్యక్రమాలు రూపొందించి వారి యొక్క ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలి అన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 29 నుండి జనవరి 4వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుంది అని, ఈ యొక్క శిక్షణలో పాల్గొనటానికి

ఎటువంటి విద్యార్హతలు అవసరం లేదు అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఇంచార్జ్ ఆచార్య ఆర్. శివరాంప్రసాద్, ఇంచార్జ్ రిజిస్టర్ ఆచార్య జీ. సింహాచలం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దివ్య తేజ మూర్తి మరియు సిఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ సిఎస్ఆర్ కార్యాలయంలో గాని లేదా 9848286477 ఫోన్ నెంబర్ తెలుసుకోనవలెను.

# ప్రజా దర్బార్- సమస్యల పరిష్కార వేదిక ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ!.....



వినుకొండ:-వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ , వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటం లో పవన్ కల్యాణ్, పార్టీ నేతల ఫైటింగ్..!!

ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో పర్యటిస్తున్నారు. 2022 మార్చి 14న జనసేన ఆవిర్భావ సభ కోసం ఇప్పటం గ్రామస్థులు తమ భూములు ఇచ్చారు. ఆ సమయంలో చిన్న గ్రామంలో 100 అడుగుల మేర రోడ్డు విస్తరణ పేరుతో జనసేన సానుభూతిపరుల ఇళ్లు, ప్రహారీలు కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి. 2022 నవంబర్ 4న జరిగిన ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న పవన్ కల్యాణ్ నవంబర్ 5వ తేదీన ఇప్పటం గ్రామాన్ని సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు రూ.50,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆ సమయంలో పవన్ ఇప్పటం వెళ్లేందుకు సిద్ధం అవుతుండగా పోలీసులు ఆంక్షలు విధించారు. దీంతో, ఆగ్రహించిన పవన్ వాహనం పైన కూర్చొని.. మద్దతు దారులతో కలిసి ఇప్పటం వెళ్లారు. అక్కడ పవన్ ఎన్నికల్లో గెలిచాక మళ్లీ ఇప్పటం గ్రామానికి వస్తానని మాట ఇచ్చారు. ఆ మేరకు ఇప్పటం గ్రామానికి వెళ్లాలని నిర్ణయించారు. పవన్







పర్యటన కోసం జనసేన పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు గ్రామంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇదే సమయంలో పవన్ పర్యటన ఏర్పాట్లలో భాగంగా జనసేన నేతలు వర్గాలుగా మారి గొడవకు దిగారు. కుర్చీలతో కొట్టుకొన్నారు. నాడు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు తన పర్యటనలో పవన్ మరోసారి నాగేశ్వరమ్మతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పార్టీ నేతలు పవన్ పర్యటన వేళ.. గొడవ పడటం.. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఘర్షణ కు దిగటం తో ఉద్రిక్తతకు కారణమైంది. డిప్యూటీ సీఎం హెూదాలో పవన్ పర్యటన ఆసక్తి కరంగా మారింది.

# ముత్యాలరెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం, హనుమయ్య నగర్‌లో సీసీ డ్రైన్ శంకుస్థాపన ఎమ్మెల్యే గళ్ళా మాధవి!.....



గుంటూరు వెస్:- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం 45వ డివిజన్ ముత్యాలరెడ్డి నగర్ 10వ లైన్‌లో రూ. 1కోటి,89లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని, అలాగే హనుమయ్య నగర్‌లో రూ.55లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ 45వ డివిజన్ ముత్యాలరెడ్డి నగర్ నుంచి చైతన్యపురి కాలనీ వరకు దాదాపు 500మీటర్లకు పైగా విస్తరించిన ఈ రోడ్డు కోసం అనేక అవరోధాలను ఎదుర్కొన్నాము. మొదట శంకుస్థాపన అనంతరం కాంట్రాక్టర్లు సగం పనులు చేసి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు మూడు నెలల పాటు ఈ పనిపై పోరాటం చేసి, మళ్లీ రీ-టెండర్‌కు వెళ్లి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టాల్సి వచ్చింది. మొత్తం ప్రక్రియ ఒక చిన్న యుద్ధంలా సాగి, దాదాపు ఆరు నెలల తర్వాత ఈరోజు ప్రజలకు నాణ్యమైన సీసీ రోడ్డు అందించే స్థితికి వచ్చాము" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషించిన 45వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఆయన పట్టుదలతో పోరాడి, స్థానిక ప్రజలకు ఈ అద్భుతమైన సీసీ రోడ్డు అందించడంలో ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. ఈ రోడ్డు ప్రారంభంతో ముత్యాలరెడ్డి నగర్‌తో పాటు చుట్టుపక్కల కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత ఐదు సంవత్సరాల్లో 45వ డివిజన్‌లో ఒక్క చిన్న రోడ్డు గానీ, కాలువ గానీ వేసుకోలేని పరిస్థితి ఉందని గుర్తుచేశారు.

అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిస్థితి పూర్తిగా మారిందని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మొత్తం ఎటు చూసినా అభివృద్ధి పనులతో ముందుకు సాగుతుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ రోడ్డు మరియు డ్రైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో సహకరించిన అధికారులకు, కాంట్రాక్టర్లకు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. “కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంది. ప్రజల ఆనందమే మా ఆనందం. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరరావు, కొమ్మినేని కోటేశ్వరరావు, దుడికి సాంబయ్య, నాగులు మీరా, షేక్ రఫీ, కూరాకుల శోభారాణి, ములక సత్యవాణి, బెజవాడ కృష్ణా రెడ్డి, పాటిబండ్ల విజయ్, సాయి కృష్ణ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలి



నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది

పార్టీ కార్యక్రమాల అమలుతీరును నిరంతరం పర్యవేక్షించాలి

టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

మంగళగిరి: అందరికీ పార్టీనే సుప్రీం అని, పార్టీ ఆదేశాలను ప్రతిఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఆయా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేలా జోనల్ కోఆర్డినేటర్లు చొరవ చూపాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల అమలుతీరును క్షేత్రస్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు పర్యవేక్షించాలి. ఏవైనా లోటుపాట్లు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలి. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్ లో ఉన్న అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలి. మిగిలిన సంస్థాగత కమిటీల నియామకం కూడా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్ లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్





నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

మంత్రి నారా లోకేష్ సూచనలతో టోర్నమెంట్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో డిసెంబర్ 21 తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు జరగనున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ యొక్క ఏర్పాట్లను టీడీపీ నాయకులు శనివారం పరిశీలించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణ, ప్లే గ్రౌండ్ లెవలింగ్, క్రికెట్ పిచ్, తాగునీటి సదుపాయం వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సూచనలతో టోర్నమెంట్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా అద్భుతంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. టోర్నవెంట్‌లో 128 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రీమియర్ లీగ్ సిజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతో వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు. నియోకవర్గంలో విద్యతో పాటు క్రీడలను పోత్సహించండం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏపీని క్రీడారంగంగా తీర్చిదిద్దటమే మంత్రి నారా లోకేష్ ధ్యేయమని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇంటి స్థలంతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నారని చెప్పారు. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేలా కూటమి ప్రభుత్వం రాబోయే ఐదేళ్లకు కొత్త క్రీడా విధానం రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం



శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ (డి.ఆర్.సి) సమావేశం రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో జరుగనున్నది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ , ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు.

# గుంటూరు పశ్చిమ ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



పీకలవాగు సమగ్ర అభివృద్ధి, రక్షణ గోడలు, తాగునీటి సరఫరాపై కీలక విజ్ఞప్తులు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలసి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన పీకలవాగు అభివృద్ధి, రక్షణ గోడ నిర్మాణం, తాగునీటి సరఫరా నిర్వహణతో పాటు పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. పీకలవాగు అభివృద్ధి పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసిన ప్రధాన విజ్ఞప్తి. గుంటూరు నగరానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన పీకలవాగును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. పీకలవాగు మొత్తం పొడవునా సమగ్ర సర్వే నిర్వహించి, ఇంజనీరింగ్ అధికారుల చేత పూర్తి స్థాయి డిజైన్ రూపొందించి, ప్రారంభం నుంచి చివరి వరకు రెండు వైపులా కాంక్రీట్ రక్షణ గోడలు నిర్మించాలని కోరారు. ఇళ్లకు సమీప ప్రాంతాల్లో చెత్త కాలువలో పడవేయకుండా, పిల్లలు ప్రమాదానికి గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి వర్షాకాలంలో పీకలవాగు ప్రవాహం సజావుగా సాగకపోవడం వల్ల లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని, దీంతో గుంటూరు లాంటి నగరంలో ప్రతి వర్షాకాలం పునరావాస కేంద్రాల సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా తుఫాన్లు, సముద్రతీర ప్రాంతాల్లో మాత్రమే అవసరమయ్యే రిహాబిలిటేషన్ సెంటర్లు గుంటూరులో వర్షాలకే ఏర్పాటు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎండాకాలం ఈ పనులు చేపట్టేందుకు అనుకూల సమయమని, ఇప్పుడే సమగ్ర డాక్యుమెంట్ మరియు ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసి పీకలవాగు అభివృద్ధి పనులు ప్రారంభిస్తే భవిష్యత్తులో



గుంటూరు ప్రజలను ఈ సమస్య నుంచి శాశ్వతంగా రక్షించవచ్చని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌కు మూసీ నది, విజయవాడకు బుడమేరు ఎంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయో, గుంటూరుకు పీకలవాగు కూడా అంతే కీలకమని పేర్కొంటూ, నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ మొత్తం సజావుగా ప్రవహించేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. పీకలవాగు అభివృద్ధిని ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టడం తన కర్తవ్యమని, ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ తాగునీటి సరఫరా గురించి అభ్యర్థన గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు మారుమూల

ప్రాంతాల్లో ఇప్పటికీ గంటపాటు కూడా తాగునీరు అందని పరిస్థితి ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మత్తులకు గురైన పైప్‌లైన్లను పూర్తిగా రీడిజైన్ చేసి, ఆధునిక న్యూ వాటర్ సప్లై సిస్టమ్ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై గతంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి నివేదికలు అందించామని, కొన్ని మార్పులు జరిగినప్పటికీ పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలంటే

ముఖ్యమంత్రి స్థాయిలో చొరవ అవసరమని పేర్కొంటూ, సంబంధిత నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు.


ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన దృష్టికి తీసుకొచ్చిన అంశాల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# జగన్ బర్త్ డే వేళ.. వైసీపీకి బిగ్ షాక్




అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం వేళ వైసీపీకి భారీ షాక్ తగిలింది. శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నంలో 3000 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్వాగతం పలికారు.వీరిలో పలువురు జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు. వీరి చేరిక టీడీపీకి మరింత బలాన్ని ఇస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రామస్థాయి రాజకీయాల్లో వీరి చేరికతో బలం పెరుగుతోందని టీడీపీ నేతలు కూడా అంటున్నారు. వైసీపీకి ఇది కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీలో ఈ కొత్త చేరికలు, 2024 ఎన్నికల కోసం ప్రత్యేకంగా టీడీపీకి మంచి ఫలితాలు అందించవచ్చని పేర్కొన్నారు.

# జగన్ బర్త్‌డే వేడుక.. వైసీపీలో బయటపడ్డ కుమ్ములాటలు..!




వైసీపీలో మరోసారి కుమ్ములాటలు బయటపడ్డాయి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలను వైసీపీ నేతలు నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో పలు నియోజకవర్గాల్లో జరిగిన బర్త్‌డే వేడుకలు చర్చనీయాంశంగా మారాయి. మరోసారి నేతల మధ్య తీవ్ర విభేదాలు, కుమ్ములాటలు బయటపడ్డాయి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను వైసీపీ నేతలు నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన బర్త్‌డే వేడుకలు చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన వివాదం వైసీపీ శ్రేణుల మధ్య హాట్ టాపిక్‌గా మారింది. జగన్ పుట్టినరోజు వేడుకను వేర్వేరుగా నిర్వహించడమే దీనికి కారణంగా తెలుస్తోంది.వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి, కర్నూలు పార్లమెంటు సమన్వయకర్త బుట్టా రేణుక, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రుద్ర గౌడ్‌లు వేర్వేరుగా పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ వివాదం ఇప్పుడు వైసీపీలో

అంతర్గత విభేదాలకు నాంది పలికింది. ఫ్యాన్ పార్టీ నేతల మధ్య నెలకొన్న రగడ అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ కుమ్ములాటలతో వైసీపీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడ్డారు.పార్టీలో అగ్రనాయకులే ఇలా వేర్వేరుగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడమేంటనీ కార్యకర్తలు నిలదీస్తున్నారు. ఇలాంటి ఘటనలు పార్టీ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయని వైసీపీ నేతలు.

# గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్



బాపట్ల :– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శుక్రవారం ఉదయం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన జరుపుకునే సాయుధ దళాల పతాక దినోత్సవంలో వారి శౌర్యం, విధి పట్ల అంకితభావం, అత్యున్నత స్థాయి నైపుణ్యానికి అభివందనం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాపట్ల జిల్లాలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి గరిష్ట విరాళాలు సేకరించినందుకు రాష్ట్ర గవర్నర్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అవార్డును అందుకున్నారు.

# పురోహితుల క్రికెట్ టోర్నమెంట్ అదుర్స్

మంత్రోచ్ఛారణలు చేయడమే కాదు.. బ్యాట్ పట్టి మడతేస్తాం.. గంటకొట్టి భగవంతుని ప్రార్థించడమే కాదు.. బాల్‌పట్టి వికెట్లను ఎగరగొడతాం అంటున్నారు అర్చకులు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో రాష్ట్ర స్థాయి పురోహిత క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భీమవరం డీఎన్‌ఆర్ కాలేజీ గ్రౌండ్ లో ఈ నెల 21 నుండి 28 వరకూ పురోహిత క్రికెట్ లీగ్ సీజన్ 3 జరుగుతుంది. క్రికెట్ లీగ్ ను పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఎంపీ పాకా సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ నాగరాణి ప్రారంభించారు. ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు కు చెందిన 20 పురోహిత జట్లు ఈ లీగ్ లో పాల్గొంటున్నాయి. మొత్తం 48




మ్యాచ్ లు ఆడనున్నారు. ఎప్పుడూ పంచె కట్టుతో దేవాలయాల్లో అర్చనలు చేసే పురోహితులు క్రికెట్ లీగ్ ఆడడం ఆశక్తిగా మారింది. పంచెకట్టులో క్రికెట్ ఆడుతున్న పురోహితుల ఆటను స్థానికులు ఆశక్తిగా తిలకిస్తున్నారు.పురోహిత క్రికెట్ లీగ్ సీజన్ 3 లో విజయం సాధించిన జట్టుకు లక్ష రూపాయలు ఫస్ట్ ప్రైజ్ గా ఇవ్వనున్నారు. రన్నర్ కు 50 వేలు నగదును ఇవ్వనున్నారు.

# టెన్త్ స్టూడెంట్స్‌కు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు






శ్రద్ధగా చదవాలి.. మననం చేసుకోవాలి.. సరైన విశ్రాంతి తీసుకోవాలి అని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ టెన్త్ విద్యార్థులకు సూచించారు. బుధవారం అవనిగడ్డ విద్యానికేతన్ స్కూల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ.. తమ స్వరాష్ట్రం కర్ణాటకలో తాను టెన్త్ పరీక్షల్లో మొదటి స్థానం సాధించేందుకు అనుసరించిన స్వీయ అనుభవం చెప్పి స్ఫూర్తిని ఇచ్చారు. విద్యార్థులు నిద్రాహారాలు మాని చదివితే బుర్రకు ఎక్కదన్నారు. మెదడుకు, శరీరానికి రోజుకు తగిన విశ్రాంతినిచ్చి చదివితే గుర్తుండిపోయేలా చదివే శక్తి లభిస్తుందన్నారు. చదివే ముందు ఐదు నిమిషాలు ప్రాణాయామం, చదివిన తరువాత మననం చేసుకోవటం ముఖ్యం అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలనే పట్టుదలకు తోడు గ్రూప్ స్టడీ ఇంపార్టెంట్ అన్నారు. విద్యార్థులు తమకు పట్టున్న సబ్జెక్ట్ గురించి ఆ సబ్జెక్టులో బలహీనంగా ఉన్న విద్యార్థికి వివరించే ప్రయత్నం చేస్తే ఇద్దరికీ పాఠం బాగా గుర్తుంటుందన్నారు బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. కృష్ణాజిల్లా టెన్త్ ఫలితాల్లో స్టేట్ టాప్ 5లో రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి హైస్కూల్లో టాపర్స్ 590/600 మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది టెన్త్ ఫలితాల్లో నియోజకవర్గం ఉత్తమ స్థానంలో నిలిచినప్పటికి, తప్పిన కొద్దిమంది విద్యార్థులు ఎక్కువ సబ్జెక్టుల్లో తప్పిన అంశాన్ని గమనించి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు తమలోని భయాన్ని పూర్తిగా విడనాడి పట్టుదల, క్రమశిక్షణతో చదివి నియోజకవర్గానికి జిల్లాలో, రాష్ట్రంలో మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి తమ హైస్కూల్ విద్యార్థులు రచించిన కవితలతో ముద్రించిన తేనె చినుకులు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈఓ ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రంగాల్లో నిపుణులతో అవగాహన, శిక్షణ ఇచ్చారు. అతిధులను చైర్మన్ లంకమ్మ ప్రసాద్ ఘనంగా సత్కరించారు.

# గ్రామీణ విద్యార్థులపై దృష్టి పెట్టిన ఎంఎన్ఆర్ ఫౌండేషన్




మద్దులపర్వ (ఎన్‌టిఆర్):– గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యలో ముందుకు సాగాలనే లక్ష్యంతో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్దులపర్వ ఎపి మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వర రెడ్డి, బమ్మిన కోటేశ్వరరావు, సోమేశ్వర రావు, యుటిఎఫ్ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు ప్రకాష్, ఎపి మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ పాల్గని పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, కెరీర్ గైడెన్స్, అలాగే స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించి, లక్ష్యం వైపు తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నాగేశ్వర రెడ్డి తెలిపారు. గ్రామీణ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. కెరీర్ గైడెన్స్ సెషన్లలో వివిధ

విద్యా అవకాశాలు, భవిష్యత్తు లక్ష్యాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. యుటిఎఫ్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ విద్యాభివఅద్ధిపై ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధత మరోసారి స్పష్టమైంది అని విద్యార్థులు, ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గత పదేళ్లలో ప్రఖ్యాత IITల్లో భారీగా బీటెక్ సీట్ల కోత.. కారణం ఇదే!



గడచిన దశాబ్ద కాలంలో పలు ఐఐటీల్లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) కోర్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లకు చెందిన వందలాది BTech సీట్లు రద్దు అయ్యాయి. కొన్ని IITలలో కెమికల్, టెక్స్‌టైల్, మైనింగ్, మెటలర్జీ, మెటీరియల్స్ వంటి బ్రాంచ్‌లు తమ సీట్లలో దాదాపు నగం సీట్లను కోల్పోయాయి. JEE అడ్వాన్స్‌డ్ సీట్ మ్యాట్రిక్స్ డేటా ఈ విషయాలను వెల్లడిస్తుంది. ఉదాహరణకు IIT ఢిల్లీలో 2015 కంటే 2025లో BTech టెక్స్‌టైల్ ఇంజనీరింగ్‌లో 48.07% తక్కువ సీట్లు ఉన్నాయి. అదేవిధంగా IIT రూర్కీలో ఇదే కాలంలో మెటలర్జికల్, మెటీరియల్స్ ఇంజనీరింగ్‌లో సగానికి పైగా సీట్లు అంటే 54.5% సాట్లు తగ్గాయి. ఇది అందించే బయోటెక్నాలజీ, పాలిమర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో దాని అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను కూడా నిలిపివేసింది. కొత్త బ్రాంచ్‌ల రాకతో ఈ తగ్గుదల సంభవించినట్లు తెలుస్తుంది. ఐఐటీలలో మొత్తం సీట్ల సంఖ్య 80% పైగా పెరిగాయి. 2015లో 10,006 నుంచి 2025లో 18,160కి పెరిగడమే ఈ మార్పుకు ప్రధాన కారణం.ఈ మార్పులను ట్రాక్ చేయడానికి ఆయా సీట్ల డేటాను Careers 360.. JIC నివేదిక ద్వారా ప్రతి ఏడాది JEE అడ్వాన్స్‌డ్‌ను నిర్వహించడానికి బాధ్యత వహించే IIT సంకలనం చేస్తుంది. సీట్లు, బ్రాంచ్‌లు, ప్రశ్నాపత్రాలు, విద్యార్థుల పనితీరుపై వివరాలను ఇది అందిస్తుంది. అయితే 2016 – 2017 సంవత్సరాలకు బ్రాంచ్ వారీగా సీట్ మ్యాట్రిక్స్ అందుబాటులో లేదు. 2015 నుంచి 2025 వరకు జరిగిన IIT ప్రవేశ పరీక్ష, JEE అడ్వాన్స్‌డ్ ప్రతి రౌండ్ తర్వాత JIC నివేదికలలో వెల్లడించింది. Careers 360.. బొంబాయి, ఢిల్లీ, మద్రాస్, ఖరగ్‌పూర్, కాన్పూర్, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (BHU) వారణాసి, రూర్కీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (ISM) ధన్‌బాద్.. ఈ 8 ఇన్‌స్టిట్యూట్‌ల సీట్లను పరిశీలించింది. ఓపెన్, అన్‌రిజర్వ్ సీట్ల సంఖ్యను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. ఎందుకంటే 2019 జనవరిలో 10% EWS కోటా ప్రవేశపెట్టడంతో %××%లలో మొత్తం సీట్ల సంఖ్య పెరిగింది. మొత్తం సీట్లలో వారి వాటా 10 శాతం పాయింట్లు తగ్గిపోతున్నప్పటికీ 50.5% నుండి 40.5%కి తగ్గకుండా పెరుగుదల తోడ్పడింది. IITలలో రక్షణ సిబ్బంది పిల్లలకు సూపర్ న్యూమరరీ సీట్లు, వికలాంగ అభ్యర్థులకు రిజర్వేషన్లు కూడా ఉన్నాయి. అన్ని కులాలు, లింగాలు, సామర్థ్యాలకు ఓపెన్ రిజర్వేషన్ లేని సీట్లు మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. ముఖ్యంగా 2015 2025 మధ్య, అనేక కోర్ బ్రాంచ్‌లు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో సీట్లను

కోల్పోయాయి. వీటిలో ఎనిమిదింటిలో కెమికల్ ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్స్ అండ్ మినరల్, మైనింగ్ ఇంజనీరింగ్ ఉన్నాయి. ఐఐటీ రూర్కీ, ఐఐటీ ఢిల్లీలో ఎక్కువగా సీట్ల కోత ఎనిమిది ఐఐటీలలోని అన్ని విభాగాల్లోనూ సీట్ల కోత కనిపిస్తుంది. ఐఐటీ రూర్కీలోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్‌లో తీవ్ర కోత నమోదైంది. దశాబ్ద కాలంలో దాని బిటెక్ సీట్లలో 54.55% కోల్పోవల్సి వచ్చింది. ఐఐటీ ఢిల్లీ టెక్స్టైల్ ఇంజనీరింగ్ విభాగంలో కూడా ఇదే విధమైన క్షీణత కనిపించింది.

బయోటెక్నాలజీ, పాలిమర్ సైన్స్, ఇంజనీరింగ్ వంటి కొన్ని బ్రాంచ్‌లను ఐఐటీ రూర్కీలో నిలిపివేశారు. 2015లో బయోటెక్నాలజీలో మొత్తం 45 సీట్లు ఉన్నాయి ఉంటే అందేలో 23 సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. 2018 నాటికి ఇన్‌స్టిట్యూట్ ఈ సంఖ్యను వరుసగా 35, 15కి తగ్గించింది. 2019, 2020లో EWS కోటా పెరుగుదలకు దారితీసింది. కానీ 2021లో IIT రూర్కీ ఈ బ్రాంచ్‌ను పూర్తిగా తొలగించింది. పాలిమర్ సైన్స్, ఇంజనీరింగ్ బ్రాంచుల్లో కూడా 2015 నుంచి 2018 వరకు సీట్లలో కోతలు వచ్చాయి.

# పవన్ కళ్యాణ్ ను అనవసరంగా కెలుకుతున్న వైసిపి!



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ హెచ్చరికలు వచ్చిన ప్రతిసారి పవన్ కళ్యాణ్ స్పందిస్తుంటారు. ఈసారి కూడా అలానే స్పందించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి జగన్మోహన్ రెడ్డి ఇటీవల హెచ్చరికలు జారీచేసిన సంగతి తెలిసిందే. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానంలో మెడికల్ కాలేజీల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. కానీ అది ప్రైవేటీకరణ అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ అంటూ కార్యక్రమాన్ని నిర్వహించింది. గవర్నర్ అబ్దుల్ నజీర్ కు జగన్మోహన్ రెడ్డి దీనిపై వినతిపత్రం కూడా అందించారు. ఈ క్రమంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు ముందుకు వచ్చే వారిని తమ అధికారంలోకి వస్తే అరెస్ట్ చేస్తామని జగన్ హెచ్చరించారు. కేసులు నమోదు చేస్తామని కూడా చెప్పుకొచ్చారు. దీనిపై పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. తాము అధికారంలో ఉన్నామన్న విషయాన్ని గ్రహించుకోవాలని హెచ్చరించారు. ఎప్పుడుకో మీరు అధికారంలోకి వస్తారు కానీ ఇప్పుడు మేం అధికారంలో ఉన్నామన్న విషయాన్ని గ్రహించుకోవాలని స్పష్టం చేశారు. యోగి ఆదిత్యనాథ్ తో పాటు నక్సల్స్ విషయాన్ని ప్రస్తావించారు పవన్ .

–మరో 15 ఏళ్ల పాటు కూటమి..

మరో 15 ఏళ్ల పాటు కూటమి అధికారంలోకి ఉంటుందని పవన్ పదేపదే చెబుతున్నారు. అయితే ఇది ఎంత మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడటం లేదు. పవన్ కళ్యాణ్ తో పాటు జనసైనికులను అవమానిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు కొమ్ము కాయడమే మీ పని అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ నేరుగా స్పందించారు. మరో మూడు ఎన్నికల్లో కూటమి గెలుస్తుందని స్పష్టం చేశారు.. చంద్రబాబు సమర్ధవంతుడైన నాయకుడిగా అభివర్ణిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ నుండి రాజకీయంగా విమర్శలు వచ్చిన ప్రతిసారి పవన్ నోటి నుంచి మరో 15 ఏళ్ల పాటు కూటమి ఉంటుందన్న మాట వస్తోంది. ఆపై వైయుస్సార్ కాంగ్రెస్ పార్టీని

అధికారంలోకి రానివ్వనని.. చంద్రబాబు కూటమి నాయకుడు అంటూ తేల్చి చెబుతున్నారు.

– నేరుగా హెచ్చరికలు. .

తాజాగా పవన్ కళ్యాణ్ స్పందించారు. అమరజీవి పేరిట జలజీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్చరికలతో కూడిన వ్యాఖ్యలు చేశారు. వైసిపి గుండాయిజాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి వారికి ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాంటి వారి ట్రీట్మెంట్ సరిపోతుందని తేల్చి చెప్పారు. దేశంలో నక్సలిజాన్ని ప్రభుత్వాలు అణచివేసాయని.. మీరు ఒక లెక్క అంటూ తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. అయితే జగన్మోహన్ రెడ్డి తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కెలికిన ప్రతిసారి పవన్ ఇదే మాదిరిగా స్పందిస్తుండడం విశేషం. మౌనంగా ఉంటేనే వైసిపి జోలికి పవన్ వెళ్లడం లేదు. పొరపాటున ఏ మాట అనినా దానికి మూల్యం తప్పదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పవన్ కళ్యాణ్ నుంచి.

# వైసీపీని నిలబెడితే చాలు అధికారం వస్తుందన్న భ్రమలో జగన్!

రాజకీయ పార్టీలకు జయాపజయాలు అనేవి సహజం. సర్వసాధారణం కూడా. ఓడిన పార్టీ గెలవాలని చూస్తుంది. గెలిచిన పార్టీ ఆ విజయాన్ని నిలుపుకోవాలని చూస్తుంది. సిద్ధాంత విభేదాలు తప్ప.. ప్రతి పార్టీ అంతిమ సిద్ధాంతం ప్రజలకు ఉపయోగపడడమే. వెళ్లే దారి వేరైనా.. అన్ని రాజకీయ పార్టీల గమ్యం మాత్రం ఒక్కటే. అయితే ఆ పార్టీల లోపాలు, వైఫల్యాలు, ఉత్తమ ఫలితాలు అనేవి మాత్రమే చర్చకు వస్తాయి.వాటినే పరిగణలోకి తీసుకుంటారు. 2014లో జగన్మోహన్ రెడ్డి ఓడిపోయారు. 2019లో చంద్రబాబు ఓడిపోయారు. 2024లో మరోసారి జగన్కు ఓటమి ఎదురైంది. అయితే ఇలా ఓటములు ఎదురైన పార్టీలు అందుకు కారణాలను అన్వేషిస్తుంటాయి. పోస్టుమార్టం చేస్తుంటాయి.

**– దయనీస్థితిలో లేదు..**

2025 ఏడాదిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై రివ్యూ చేస్తే.. దయనీయ స్థితిలో లేదనే చెప్పొచ్చు. జగన్మోహన్ రెడ్డితో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరు కాకపోవడం.. అదే దురహంకారంతో



మాట్లాడుతుండడం మాత్రం ఆ పార్టీకి బ్యాక్ డ్రాప్. కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి ప్రజల మనసును గెలవాలని చూస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం తమ పార్టీ శ్రేణులకు అదే పిలుపునిచ్చి ప్రజలతో మమేకం కావాల్సిన పరిస్థితి ఉంది. కానీ ఆయన అలా చేయడం లేదు. ఎంతవరకు ప్రభుత్వం పై వ్యతిరేకత, ప్రజా వ్యతిరేకత వంటి మాటల దాడితో గడిపేస్తున్నారు. దీనివల్ల ఆ పార్టీకి నష్టమే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. ప్రజలు ఇష్టపడే, మెచ్చుకునే విధంగా పోరాటాలు చేయాలి. అలా చేయకపోతే ఆ పార్టీకి ఎప్పటికీ కష్టమే.

**– తిరిగి నిలబెట్టడంలో..**

వైసీపీని తిరిగి నిలబెట్టడంలో మాత్రం జగన్ కొంతవరకు సక్సెస్ అయ్యారు. ఎలాగోలా పార్టీని నిలబెట్టాలి అనేది ఆయన ఆలోచన. ఎలాగూ టిడిపి కూటమికి ప్రత్యామ్నాయం లేదు. జగన్ తో పాటు వైసీపీ నేతల ఆలోచన కూడా అదే. మంచి గానైనా చెడుగానైనా ఏదో విధంగా పార్టీ గురించి చర్చ జరగాలన్నది వారి ఆలోచన. ఎలాగైనా పార్టీ నిలబెడుతుంది కదా అనేది వారి ధీమా. జగన్ చేస్తున్న ప్యాలెస్ రాజకీయాలతో

వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ గెలుస్తుందా? లేదా? అని చెప్పడం చాలా కష్టం. అయితే ఏపీలో తిరుగులేని పార్టీగా నిలపడంలో జగన్ సఫలం అయ్యారని చెప్పవచ్చు. కానీ ఆయన వెళ్తున్న విధానం విరుద్ధం. అయితే ప్రజల్లో పార్టీని నిలబెట్టాలి అంటే ఏదో ఒక మార్గం అవసరం. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఏదో ఒక ఫైట్ చేయాలని పార్టీని యధాతథంగా నిలిపి.. తన మార్కు రాజకీయాన్ని నచ్చే పార్టీ శ్రేణులను నిలబెట్టుకుంటూ వెళ్తున్నారు జగన్మోహన్ రెడ్డి.

– **ఆయన ఆలోచన అదే..**

జగన ఆలోచన ఎలా ఉంది అంటే.. పార్టీని నిలబెట్టుకుంటే చాలు అధికారం తనంతట అదే వస్తుందని ఆయన భావిస్తున్నారు. రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం అధికారమే అయినప్పుడు దానిని సాధించే దిశగా ముందుకు సాగాలి అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. జగన్ నమ్మకానికి ఓ బలమైన కారణం కనిపిస్తోంది. సాధారణంగా ఒకసారి అధికారంలోకి వచ్చిన పార్టీ భవిష్యత్తులో మళ్లీ ఎప్పుడూ ఒకప్పుడు తప్పకుండా అధికారంలోకి వస్తుందన్న నమ్మకమే. అందుకే పార్టీని అలా నడుపుతున్నారు జగన్మోహన్ రెడ్డి. ప్రజలు ఇష్టపడుతున్నారా? అది ప్రజాస్వామ్య యుతమా? అన్నది కాదు. ఎలాగోలా పార్టీని నడిపి అలానే ఉంచితే ఏపీ ప్రజలే తనకు అధికారం ఇస్తారన్న ధీమా జగన్మోహన్ రెడ్డి ది. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు కూడా.

# ఏపీలో యూపీ సీఎం యోగి ట్రీట్మెంట్.. పవన్ కళ్యాణ్ సంచలనం!

ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. అయితే ప్రజా ఉద్యమాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో మేము గెలిస్తే అంతే అంటూ వైసీపీ శ్రేణులు హెచ్చరిస్తున్నాయి. అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణకు ముందుకు వచ్చే వారిని అరెస్ట్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. చివరకు పిఠాపురం నియోజకవర్గంలో పిల్లలతో కూడా కులాల గురించి మాట్లాడిస్తున్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అయితే ఇటీవల కూటమికి ఆదరణ తగ్గుతోందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్రాఫ్ పెరుగుతోందని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే చంపేస్తాం అంటూ హెచ్చరించిన వారు సైతం ఉన్నారు. రప్పా రప్పా అంటున్న వారు ఉన్నారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అలా చేస్తాం అంటున్నారు. కానీ మేము అధికారంలో ఉన్నాం అన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మీలాంటి వారికి ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలో తెలుసు అని చెప్పారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రస్తావన తెచ్చారు. దీంతో మున్ముందు రాష్ట్రంలో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోంది. అటు లోకేష్ సైతం ఎవరికి ఎలాంటిప్పుడు ట్రీట్మెంట్ ఇవ్వాలో తెలుసు అంటూ స్పష్టం చేశారు. దీంతో ఈ ఇద్దరి నేతల మాటలు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సెగలు పుట్టిస్తున్నాయి. ఇటీవల

రెచ్చిపోతుండడంతో.. కొద్ది నెలల కిందట కూటమి ప్రభుత్వం దూకుడు మీద వ్యవహరించింది. సోషల్



మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. కొందరికి అయితే సరైన ట్రీట్మెంట్ నడిచింది. కానీ ఇటీవల సోకాల్డ్ వైసిపి మేధావులు, ఆపై అనుకూల సర్వేలు రావడం.. కూటమి పార్టీల్లో నేతలను పెద్దలు హెచ్చరించడంతో ఏవేవో జరిగిపోతున్నాయని ప్రచారం చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో తన పాత ధోరణితో వ్యవహరిస్తోంది. పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పిల్లలతో కులాల గురించి కూడా మాట్లాడించి పోస్టులు పెట్టిస్తున్నారు. కొందరైతే చంపేస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇవన్నీ పవన్ కళ్యాణ్ దృష్టికి రావడంతో ఈరోజు ఆయన గట్టిగానే స్పందించారు. సరైన ట్రీట్మెంట్ అంటూ లోకేష్ వ్యాఖ్య.. మంత్రి నారా లోకేష్ సైతం ఎక్కడ వెనక్కి తగ్గడం లేదు. తనదైన రీతిలో ఇప్పటికీ హెచ్చరిక ధోరణితోనే మాట్లాడుతున్నారు. మన పని మనం చేసుకు వెళ్దాం. ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలో తెలుసు అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు హితబోధ చేస్తూనే.. మరోవైపు ప్రత్యర్థులకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ముచ్చెమటలు పడుతున్నాయి. అయితే లోకేష్ హెచ్చరిక ఒకవైపు.. పవన్ హెచ్చరిక మరోలా ఉంది. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను గుర్తు చేశారు. అక్కడ రౌడీ షీటర్లతో పాటు గ్యాంగ్ స్టార్లను ఏరి పారేశారు యోగి. బుల్డోజర్ సంస్కృతి కూడా అక్కడ తీసుకొచ్చారు. ఇప్పుడు దానినే గుర్తు చేస్తూ పవన్ మాట్లాడడంతో రాష్ట్రంలో త్వరలో ఏదో జరగబోతుందన్న అనుమానాలు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు వైసీపీ దూకుడు నేతల అరెస్టులు, కేసులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్ ప్రారంభమవుతుందన్న అనుమానాలు పెరుగుతున్నాయి.

# తెలంగాణ ఆలయానికి పవన్ రూ. 30 కోట్లు!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు విపరీతమైన సెంటిమెంట్ ఉండేది. ఆయనలో భక్తి భావాలు అధికం. జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, వారాహి యాత్రకు ముందు ఆయన తెలంగాణలోని ఓ ఆలయానికి తరచూ వెళ్లేవారు. అదే ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం. జగిత్యాల జిల్లాలో ఉంది. అప్పట్లో ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకునే వారు పవన్ కళ్యాణ్. మొక్కులు కూడా చెల్లించుకున్నారు. వరాహి యాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆయన పూజలు కూడా చేసేవారు. అయితే ఇప్పుడు అదే ఆలయానికి ఏకంగా 30 కోట్ల రూపాయలు ఇప్పించారు పవన్ కళ్యాణ్. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆ నిధులు మంజూరు చేయించినట్లు సమాచారం. పవన్ ప్రత్యేక సిఫార్సులతోనే ఆ నిధులు కేటాయించినట్లు దేవాదాయ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై అధికారికంగా త్వరలో ఒక ప్రకటన వచ్చే



అవకాశం ఉంది.

**ప్రత్యేక సెంటిమెంట్..**

పవన్ కళ్యాణ్ కు కొండగట్టు ఆలయం అనేది ప్రత్యేక సెంటిమెంట్. ఆయన రాజకీయ జీవితంలో పలుమార్లు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు సమయంలో కూడా ఈ ఆలయానికి వచ్చి పూజలు చేసిన సందర్భాలు ఉన్నాయి. జనసేన పార్టీ ప్రారంభ సమయంలో కూడా పూజలు చేశారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభానికి ముందు వారాహి వాహనానికి ఇదే ఆలయంలో పూజలు కూడా చేశారు. అంతటి సెంటిమెంట్ ఈ ఆలయంతో పవన్ కళ్యాణ్ కు. గత ఏడాది ఆలయ సందర్శన సమయంలో..

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిప్యూటీ సీఎం గా బాధ్యతలు తీసుకున్న తర్వాత కూడా ఆలయ అభివృద్ధిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు

పవన్ కళ్యాణ్. భక్తుల సౌకర్యార్థం వసతి కోసం వంద గదులు, దీక్ష మండపం నిర్మాణానికి ఈ 30 కోట్ల రూపాయల టీటీడీ నిధులను వినియోగించనున్నట్లు తెలుస్తోంది. 2024 జూన్ లో వారాహి దీక్షలో భాగంగా కొండగట్టు వెళ్లారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దేవస్థానం దుస్థితిని పవన్ కళ్యాణ్ కు వివరించారు. అప్పట్లో సానుకూలంగా స్పందించారు పవన్. ఇప్పుడు టీటీడీ నుంచి నిధులు ఇప్పించారు.

# దుబాయ్ వేదికగా “ఎన్టీఆర్ సజీవ చరిత్ర” బుక్ లాంచ్..!



దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ( నందమూరి తారక రామారావు)కు మరి అరుదైన ఘనత దక్కింది. దుబాయ్‌లో నిర్వహించిన తెలుగు వారి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని.. “ఎన్టీఆర్ సజీవ చరిత్ర” అనే గ్రంథాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని.. పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాజకీయ కార్యదర్శి టి.డి.జనార్దన్ వెల్లడించారు.ఈ సందర్భంగా టి.డి.జనార్దన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించినప్పటికీ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు మాత్రం ఎన్టీఆర్ ఒక్కరేనని స్పష్టం చేశారు. తెలుగునాట రాజకీయాల చరిత్రను ఎన్టీఆర్‌కు ముందు.. ఎన్టీఆర్‌కు తర్వాత అనే విధంగా విభజించవచ్చని అన్నారు. రాజకీయాల్లో విలువలు, ప్రజాస్వామ్యం, సామాన్యుడి గౌరవం అనే అంశాలకు ఎన్టీఆర్ కొత్త అర్థం తీసుకొచ్చారని గుర్తు చేశారు.ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, భావజాలాన్ని నేటి తరం యువతకు, రాబోయే తరాలకు అందించాలన్న సంకల్పంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని జనార్దన్ తెలిపారు. అందరి సహకారం, సమన్వయంతో ఎన్టీఆర్ జీవితం, రాజకీయ ప్రయాణం, సామాజిక సేవలను ప్రతిబింబించేలా పలు పుస్తకాలను వెలువరిస్తున్నామని వివరించారు. కాలానుగుణంగా డిజిటల్ మాధ్యమాలను కూడా వినియోగించుకుంటూ.. ఎన్టీఆర్ ఆలోచనలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రత్యేక ‘అన్న ఎన్టీఆర్’ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించామని ఆయన వెల్లడించారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన టీడీపీ సీనియర్ నేత మనవడు..!

విశాఖపట్నం జిల్లా భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మనవడు గంటా జిష్ణు ఆర్యన్ అద్భుతమైన ప్రతిభతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కేవలం 8 ఏళ్ల వయస్సులోనే తన మేధస్సుతో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి గర్వకారణంగా నిలిచాడు. అతి చిన్న వయసులోనే అసాధారణ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో జిష్ణు ఆర్యన్ ఈ

ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ప్రస్తుతం ఈ వ్యవహారం ఏపీ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. కాగా కేవలం 60 సెకన్ల వ్యవధిలో గోల్డెన్ రేషియో (స్వర్ణ నిష్పత్తి)కి సంబంధించిన.. 216 దశాంశాలను చెప్పిన జిష్ణు ఆర్యన్ ఈ అరుదైన ఘనత సాధించాడు. సాధారణంగా పెద్దలకే క్లిష్టంగా అనిపించే ఈ గణిత నిష్పత్తిని ఎనిమిదేళ్ల వయసులోనే గుర్తుంచుకుని చెప్పడం చూసి అక్కడున్న నిపుణులు, ప్రేక్షకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చిన్నారి అసాధారణ ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పట్ల ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో కూడా జిష్ణు ఆర్యన్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధిస్తాడని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా జిష్ణు ఆర్యన్ తండ్రి రవితేజ.. తల్లి శరణి, మాజీ మంత్రి పొంగూరి నారాయణ కుమార్తె. రవితేజ – శరణి దంపతులు ప్రస్తుతం నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యారంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి బిడ్డ ప్రతిభను గుర్తించి, సరైన మార్గనిర్దేశం చేసి ఈ విజయాన్ని సాధించగలిగేలా చేశారని వారిని కూడా మెచ్చుకుంటున్నారు. జిష్ణు ఆర్యన్ సాధించిన ఈ విజయం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. చిన్న వయసులోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే, ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించవచ్చని ఈ ఘనత మరోసారి నిరూపించింది .

# జగన్‌కు షర్మిల స్పెషల్ విషెస్, తొలి సారి – పవన్.. సాయిరెడ్డితో సహా..!!



మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం ఈ రోజు. పలువురు ప్రముఖులు జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు జగన్ జన్మదినం సెలబ్రేట్ చేస్తున్నారు. పార్టీ ముఖ్యులు.. కార్యకర్తలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. బెంగళూరులో అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా జగన్ కు శుభాకాంక్షలు అందుతున్నాయి. కాగా, జగన్ సోదరి షర్మిల ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్.. సాయిరెడ్డి సహా పలువురు శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు చేసారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం వేళ సోదరి షర్మిల స్పందించారు. జగన్ తో విభేదించిన తరువాత షర్మిల దాదాపుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పటం ఇదే తొలి సారిగా పార్టీ నేతలు చెబుతున్నారు. రాఖీ తో సహా పలు సందర్భాల్లో షర్మిల ట్వీట్లు చేసినా.. జగన్ ప్రస్తావన ఎక్కడా చేయలేదు. రాజకీయంగా జగన్ ను టార్గెట్ చేసిన షర్మిల ప్రస్తుతం కొంత తీవ్రత తగ్గించినట్లు కనిపిస్తోంది. జగన్ – షర్మిల ఇద్దరూ వైఎస్ జన్మదినం.. వర్ధంతి రోజున ఇడుపులపాయలో ఒకే చోటకు వెళ్లినా.. పలకరింపులు చోటు చేసుకోలేదు. కాగా.. ఈ సారి జగన్ కు జన్మదినం వేళ షర్మిల ట్వీట్ చేసారు. అందులో..." అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి జన్ మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.." అని పేర్కొన్నారు. ఈ పోస్టింగ్ కు పెద్ద ఎత్తున కామెంట్స్ పోస్టు అవుతున్నాయి.

# సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా వాజ్‌పేయికి ఘన నివాళులు అర్పించిన గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్

సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా వాజ్‌పేయికి ఘన నివాళులు అర్పించిన గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ విజయవాడ, 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా గురువారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన మాజీ ప్రధాన మంత్రి భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, శ్రీ వాజ్‌పేయి గొప్ప వక్త, కవి మరియు సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుబడిన పరిపాలన దక్షకుడు అని అన్నారు. గ్రామాలను రహదారులకు అనుసంధానించే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్



నగరాలను అనుసంధానించే స్వర్ణ చతుర్భుజ్ ప్రాజెక్ట్ లాంటి అనేక సేవలను శ్రీ వాజ్‌పేయి దేశానికి అందించారని గవర్నర్ అన్నారు. గవర్నర్ జాయింట్ సెక్రటరీ శ్రీ పి.ఎస్. సూర్య ప్రకాష్, లోక్ భవన్ అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ 6వ త్రైవార్షిక సదస్సు

ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ (AIUBPA) యొక్క 6వ త్రైవార్షిక సదస్సు 21 డిసెంబర్ 2025 న గుంటూరు విజయమ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించబడింది.

ఈ సదస్సును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (MD & CEO) శ్రీ ఆశీష్ పాండే గారు ముంబై నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యూబీఐ విజయవాడ జోన్ జనరల్ మేనేజర్ శ్రీ సి.వి.ఎన్. భాస్కర్ రావు గారు, యూబీఐ తిరుపతి జోన్ జనరల్ మేనేజర్ శ్రీ పాత్రీ శ్రీనివాసులు గారు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శ్రీ ప్రమోద్ కుమార్ రెడ్డి గారు, యూబీఐ గుంటూరు రీజినల్ హెడ్




శ్రీ ఎస్. జవహర్ గారు, యూబీఐ నరసరావుపేట రీజినల్ హెడ్ శ్రీమతి మాధురి గారుతో పాటు ఇతర రీజినల్ హెడ్‌లు మరియు సీనియర్ అధికారులు హాజరయ్యారు. సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు పెన్షన్ అప్డేషన్, పెన్షనర్లకు ఆరోగ్య బీమా పథకాలు తదితర పెన్షనర్లకు సంబంధించిన ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి AIUBPA చైర్మన్ శ్రీ ఎం.ఎం. భాస్కర్ గారు అధ్యక్షత వహించగా, AIUBPA అధ్యక్షుడు శ్రీ ఏ.వి. రమణ గారు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జనరల్ మేనేజర్లు డా.

కె.ఎల్. రాజు గారు, డా. నాగేంద్రనాథ్ గారు, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ సమినేని కోటేశ్వరరావు గారు, రిటైర్డ్ ఇఎన్‌సి శ్రీ వెంకటేశ్వరరావు గారు కార్యక్రమానికి హాజరై సదస్సుకు మరింత గౌరవం తీసుకొచ్చారు. యూనియన్ బ్యాంక్ పెన్షనర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని సంకల్పంతో ఈ సదస్సు ముగిసింది.

# ఇక గ్రేటర్ విజయవాడ..: అమరావతితో సంబంధం లేకుండా..!!



రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్ ఇదివరకే విడుదలైంది. రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ పరిధిలోకి వచ్చే ఏడు గ్రామాల్లో తాజా భూసమీకరణ చోటు చేసుకుంది. ఈ విడతలో మొత్తం 16,666.56 ఎకరాలను సమీకరించనుంది ప్రభుత్వం. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇదివరకే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువడటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పరిణామాల మధ్య విజయవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ లోక్ సభ సభ్యుడు కేశినేని చిన్ని ఓ తాజా అంశాన్ని తెర మీదికి తీసుకొచ్చారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అత్యవసరమని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను చంద్రబాబుకు అందజేశారు. అమరావతి సచివాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి చంద్రబాబుతో భేటీ అయ్యారు. విజయవాడ సుస్థిర, ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కోసం గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం అవరమని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న గ్రేటర్ విజయవాడ ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నగర చుట్టుపక్కల ఉన్న 74 గ్రామాలను కలిపి గ్రేటర్ విజయవాడ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయటానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్– కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులకు సైతం ఓ పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తాము చేసిన ప్రతిపాదనపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# జననేత జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బలసాని!....

పత్తిపాడు:–గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ రోడ్డులో గల, ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 21–12–2025, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, గౌరవ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు “శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి” పుట్టినరోజు సందర్భంగా, కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి



"శ్రీ బలసాని కిరణ్ కుమార్" ఈ సందర్భంగా బలసాని కిరణ్ కుమార్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నంతకాలం ప్రతి పేదవానికి ఏ లోటు లేకుండా ప్రతి పథకాలు ప్రజల వద్దకే తీసుకువెళ్లడం తీసుకెళ్లి ప్రజల్లో మమేకమై పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో ఎప్పుడు స్థిరస్థాయిగా నిలిచిపోతారంటూ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా నాయకుడు అంచలంచలు ఎదిగారంటూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పరిశీలకులు షేక్ గులాం రసూల్ మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెమీ క్రిస్మస్ మరియు సంక్రాంతి వేడుకలు!.....




గుంటూరు:- ఏసుక్రీస్తు మార్గంలో ఎదుట వానికి సహాయపడడమే నిజమైన భక్తి అని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శు క్రవారం గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహ్మద్ నసీర్, డిప్యూటి మేయర్ షేక్ సజిలా, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, క్రిస్మస్ వేడుకల ద్వారా ఏసుక్రీస్తు సందేశాన్ని నేటి తరానికి తెలియచేయుట జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి వేడుకలు, సెమి క్రిస్మస్ వేడుకలు, ముస్లిం పర్వదినాలైన బక్రీద్, రంజాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ మత సామరస్యానికి కృషి చేస్తున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ తరుపున సంక్రాంతి సంబరాలు, రంజాన్, బక్రీద్ లకు తగిన ఏర్పాట్లు, సెమి క్రిస్టమస్ వేడుకలు జరుపుతున్నామన్నారు. ఏసుక్రీస్తు జీవితం త్యాగాల మయమని ఆయన ప్రజల పాపాల ప్రక్షాళనకు ప్రాణ త్యాగం చేశారన్నారు. ప్రభుత్వ ఉ ద్యోగంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టడమే ప్రజలకు సేవ చేయడం అన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక ప్రజలు క్రిస్టమస్ పండుగను జరుపుకుంటారన్నారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడమే క్రీస్తు బోధనల సారమన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిఎంసి సెమి క్రిస్టమస్ వేడుకల నిర్వహణ ద్వారా సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. సర్వమత సమ్మేళనంగా భారత దేశం ఉ ంటుందన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియచేశారు.

కార్యక్రమంలో ఏఈఎల్సి సంఘం నార్త్ ప్యారీష్ చర్చి బిషప్ బాబురావు, ఫాదర్లు పురుషోత్తం చౌదరి, సూర్య ప్రకాశరావు, విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్లు, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

# పునర్వ్యవస్థీకరణ లో బిగ్ ట్విస్ట్

ఏపీ ప్రభుత్వం కొత్తగా మూడు జిల్లాలను ఏర్పాటు చేసింది. రెవిన్యూ డివిజన్ లో మండలాల విలీనం పైనా నిర్ణయం తీసుకుంది. వీటి పైన గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించింది. కాగా.. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నేతలతో పాటుగా ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలు.. నిరసనల పైన ప్రభుత్వం నివేదిక కోరింది. ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయంలో కొన్ని మార్పుల దిశగా రెవిన్యూ శాఖ సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27న ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. అలాగే ఆరు కొత్తగా రెవెన్యూ డివిజన్లు, ఒక మండలాన్ని ఏర్పాటు చేశారు. ఈ పునర్వ్యవస్థీకరణపై నెల రోజుల్లో ప్రజలు తమ సూచనలు, సలహాలు, అభ్యంతరాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాల కలెక్టర్లకు 500కుపైగా విన్నపాలు, అభ్యంతరాలు వచ్చినట్లు తెలుస్తోంది. అందులో ఎక్కువ శాతం నెల్లూరు జిల్లా నుంచే ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను పునర్వ్యవస్థీకరణలో తిరుపతి జిల్లాలోని గూడూరు డివిజన్‌లో విలీనం చేశారు. ఈ నిర్ణయాన్ని




మూడు మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.తమ మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ గత కొద్దిరోజులుగా అధికార టీడీపీ నేతలు, కార్యకర్తలే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇదే అంశంపై వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రభుత్వానికి వరసగా లేఖలు రాశారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులను, రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇంతలా నిరసన వ్యక్తం చేస్తుంటే.. ఆ మండలాలను ఏ ప్రాతిపదికన తిరుపతిలో కలిపారన్న చర్చ మొదలైంది. దీంతో.. స్వయంగా సీఎం చంద్రబాబు నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. వారి ఆందోళనకు కారణాలు, స్థానిక అంశాలు, ఇంకా రాజకీయ పరిస్థితులపై వేర్వేరు నివేదికలు తెప్పించుకున్నారు. ప్రజా స్పందనను పరిగణలోకి తీసుకుని, ఆ తిరుపతిజిల్లాలో విలీనం చేసిన ఆ మూడు మండలా ల ను తిరిగి నెల్లూరులోనే కొనసాగించాలని ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి 10 లక్షలు విరాళం ఇచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ:-రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇందుకు ప్రభుత్వం 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించి, 58 రోజులు దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటుతో భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా స్మృతి వనాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు 10 లక్షలు విరాళం ప్రకటించి చెక్కును గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి అందజేశారు.

# డ్రగ్స్ వద్దు బ్రో – బంగారు భవిష్యత్తుకు ఇదే మార్గం

**మాదకద్రవ్యాలే యువతకు శత్రువు – అవగాహనతోనే రక్షణ**

**చెడు అలవాట్లకు చెక్ మంచి భవిష్యత్తుకు సంకల్పం**

**డ్రగ్స్ జోలికి వెళ్తే కలలు గల్లంతే**

యువతే దేశ సంపద – డ్రగ్స్‌కు నో చెప్పాలి

విద్యార్థులు చెడు దారుల్లోకి వెళ్లకుండా సక్రమమైన మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలనే లక్ష్యంతో "సంకల్పం" అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ చేయించారు



విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నార్త్ స్టేప్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరు గ్రామంలోని వీ జె డిగ్రీ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ విద్యార్థులు గంజాయి, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు మాత్రమే కాకుండా మద్యం జోలికి కూడా వెళ్లరాదని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు వారి బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేస్తాయో అధికారులు విపులంగా వివరించారు. డ్రగ్స్ అలవాటు వల్ల చదువు, ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజంలో గుర్తింపు అన్నీ ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు.విద్యార్థులు చెడు దారుల్లోకి వెళ్లకుండా సక్రమమైన మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలనే లక్ష్యంతో "సంకల్పం" అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, డ్రగ్స్‌కు సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు లేదా 112, 100 నంబర్లకు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడొద్దు బ్రో'' అనే నినాదంతో విద్యార్థులకు విస్తృతంగా సూచనలు, సలహాలు చేశారు. డ్రగ్స్ వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని, ముఖ్యంగా యువత చదువుపై దృష్టి కోల్పోయి భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. ఒకసారి మత్తు పదార్థాలకు బానిసలైతే వాటి నుంచి బయటపడటం కష్టమని, కుటుంబాలు సమాజం మొత్తం దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు డ్రగ్స్ కారణంగా నేర ప్రవృత్తి పెరిగే అవకాశం ఉందని, చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. అందుకే విద్యార్థులు చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు..యువతే దేశ భవిష్యత్తు అని, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా మాత్రమే సమాజానికి ఆదర్శంగా నిలవగలరని అన్నారు.... విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.మంగళగిరి రూరల్ ఎస్సైలు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, శివరాజ్ సింగ్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మాజీ ప్రధాని వాజ్ పేయీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు , కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. వాజ్పేయీ జయంతిని పురస్కరించుకుని వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్ , భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో సినిమా టికెట్ రేట్లపై త్వరలో జీవో..! కండిషన్లు ఇవేనా..?



ఓవైపు పొరుగు రాష్ట్రం తెలంగాణ సినిమా టికెట్ల రేట్లు పెంచేది లేదని తేల్చేసిన నేపథ్యంలో ఏపీలో మాత్రం కూటమి సర్కార్ దీనిపై కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ప్రతీ సినిమా విడుదలైనప్పుడల్లా చిత్ర నిర్మాతలు వచ్చి టికెట్ రేట్ల పెంపుకు అనుమతి ఇవ్వాలని కోరడం, ఆ మేరకు వారి బడ్జెట్లను బట్టి అనుమతులు ఇవ్వడం జరుగుతోంది. అయితే ఆ మేరకు ఏపీకి అయితే ఏమాత్రం మేలు జరగడం లేదు. దీంతో కొన్ని షరతులతో టికెట్ రేట్లు పెంచుకునేందుకు ఒకేసారి అనుమతి ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఇకపై అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని నిర్ణయించిందని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇవాళ సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్ష అనంతరం దుర్గేష్ దీనిపై స్పందించారు. ప్రతి సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని మంత్రి తెలిపారు. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం ఉంటుందన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్ పైనా చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో భేటీ అవుతామన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై చర్చించామన్నారు. మల్టీప్లెక్స్ లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతుబద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. దీనిపై త్వరలో కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందన్నారు. ఇప్పటివరకు పాత జీవో ప్రకారం హోం శాఖ ద్వారా సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నామని, ప్రస్తుతం లో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఏపీలో చిత్రీకరణ జరపాలన్న అంశంపై నిబంధనలు నిర్ణయిస్తామన్నారు.

# ఎట్టకేలకు భీమవరం డీఎస్పీపై వేటు




భీమవరం డీఎస్పీ జయసూర్యను ప్రభుత్వం బదిలీ చేసింది. కొంత కాలం క్రితం జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు. దీనికి కొనసాగింపుగా అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. పవన్ సీరియస్ తరువాత ఈ వ్యవహారం పైన డిప్యూటీ స్పీకర్ రఘురామ స్పందించారు. తనకున్న సమాచారం ప్రకారం ఆయనకు మంచి ట్రాక్ రికార్డు ఉందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలో జూదంపై పోలీసులు గట్టి నిఘా పెట్టారన్నారు. అందుకే డీఎస్పీ పైన అభియోగాలు వస్తున్నట్లు భావిస్తున్నానని చెప్పారు. కాగా.. ఇప్పుడు జయసూర్య ను బదిలీ చేస్తూ ఆయన స్థానంలో రఘు వీర్ విష్ణును నియమించారు. ఇప్పుడు ఈ బదిలీ వ్యవహారం పైన జిల్లాలో రాజకీయంగా చర్చ జరుగుతోంది.

# మద్యం సేవించని వారికి ఇది షాకింగ్ న్యూస్



మద్యపానం, ధూమపానం వల్ల శరీరానికి అనారోగ్యం. మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల లివర్ చెడిపోవడమే కాకుండా ఆ తర్వాత మరణం కూడా వచ్చే అవకాశం ఉంది. అందుకే మద్యం తాగవద్దని చాలామంది హెచ్చరిస్తూ ఉంటారు. అయితే కొందరు తమకు మద్యం, ధూమపానం అలవాటు లేదు అని.. ఇక తాము సేఫ్ గా ఉన్నామని అనుకుంటూ ఉంటారు. కానీ మద్యం చేసే వారి కంటే చేయని వారిలో కూడా లివర్ చెడిపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా మద్యం చేసేవారిలో లివర్ చెడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కానీ మద్యం తాగని వారిలో లివర్ పూర్తిగా చెడిపోయే వరకు కనీస సింటమ్స్ కూడా ఉండవు. అసలు మద్యం తీసుకొని వారిలో లివర్ ఏ విధంగా చెడిపోతుంది అంటే?ప్రస్తుత కాలంలో చాలామంది ఇంట్లో వండిన ఆహారం కంటే బయట దొరికే ఆహార పదార్థాలని ఎక్కువగా తింటూ ఉంటున్నారు. కొంతమంది అయితే ప్రతిరోజు ప్రాసెస్డ్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఎగబడి వెళ్తున్నారు. కానీ ఈ ఆహారంలో అనేక రకాల ఫ్యాటీ ఉందన్న విషయం కొంతమంది గుర్తించడం లేదు. దీంతో అదే పనిగా ప్రతిరోజు ఈ ఫుడ్ ను తీసుకుంటూ ఉంటున్నారు. అయితే ఈ ఆహారం వల్ల తాత్కాలికంగా మానసికంగా తృప్తి అవుతుంది.. అలాగే ఎనర్జీ కూడా వచ్చినట్లు అవుతుంది. కానీ దీర్ఘకాలంలో మాత్రం ఇది ఫ్యాటీ లివర్కు దారితీస్తుంది. ఆల్కహాల్ తీసుకున్న వారిలో కంటే ఆల్కహాల్ తీసుకొని వారిలో ఇది ప్రమాదకరమైన విషయం వైద్యులు చెబుతున్నారు.మద్యం తీసుకోకుండా వచ్చే ఫ్యాటీ లివర్ ఏ విధంగా ఉంటుందంటే.. ఇది ఉన్నవారు అధిక బరువుతో ఉంటారు.. వీరికి డయాబెటిక్ వ్యాధి సంక్రమిస్తుంది. కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో వీరిలో అలసట, కుడివైపు పొత్తి కడుపులో భారంగా అనిపించడం, ఆకలి తగ్గడం, కొందరిలో లివర్ సైజ్ పెరగడం వంటివి కనిపిస్తాయి. అయితే నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ గుర్తించడానికి చాలా రోజులు పడుతుంది. మనం తిన్న ఆహారంలో ఎక్కువగా పిండి పదార్థాలు ఉంటే.. అవి జీర్ణం కాకుండా లివర్ పైనే ఆగిపోతాయి. ఇలా కొన్ని రోజుల తర్వాత లివర్ను ఆక్రమిస్తుంది. దీంతో ఆ తర్వాత తీసుకున్న ఆహారం జీర్ణం కాక సమస్యలు ఏర్పడతాయి.అందువల్ల మద్యం తాగే వారి కంటే బయట దొరికే ఆహారం తీసుకునే వారిలోనే లివర్ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో బయట దొరికే ఆహారం కాకుండా ఇంట్లోనే వండిన ఆహారం తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందులోను ఎక్కువగా ఆయిల్, మసాలా వంటివి లేకుండా చూడాలి. అంతేకాకుండా ప్రతి వారంలో కొన్ని రోజులపాటు బీన్స్ వంటివి తీసుకోవాలి. వీటివల్ల శరీరంలోని అనేక ఆర్గాన్స్ ఆరోగ్యంగా ఉండగలుగుతాయి.


# ఒత్తిడి పెంచితే చిత్తవుతారు.. అన్నిటికంటే పెద్ద వ్యాధి ఇదే

అనారోగ్యానికి ప్రధాన కారణం మన చుట్టూ ఉండే వాతావరణం.. తీసుకునే వ్యసనాలు.. కల్తీ ఆహారం.. వంటివి అని చెబుతారు. కానీ ఇలాంటి వ్యసనాలు.. కల్తీ ఆహారం తీసుకొని వారి సైతం చిన్న వయసులోనే గుండె జబ్బులు పొందుతున్నారు. అనేకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. వీరికి కారణం ఏమాత్రం వ్యసనాలు కారణం కాదని కేవలం ఒత్తిడి అని కొందరు వైద్యులు తెలుపుతున్నారు. ఒత్తిడితో ఇవన్నీ వ్యాధులు ఎలా వస్తాయి? అన్న సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. కానీ ప్రస్తుత కాలంలో అనేక జబ్బులకు ఇదే కారణమవుతుంది. అయితే చాలామంది దీనిని పట్టించుకోవడం లేదు. కానీ దీనితో అనారోగ్యం ఎలా ఉంటుందో ఇప్పుడు చూద్దాం..విద్యార్థులు చదువులోనూ.. ఉద్యోగులు కార్యాలయాల్లోనూ.. గృహిణులు ఇంట్లోనూ.. వ్యాపారులు తమ కార్యకలాపాల్లోనూ.. ప్రతి ఒక్కరికి ఏదోరకంగా ఒత్తిడి ఉండే ఉంటుంది. ఈ ఒత్తిడిని కొందరు సునాయాసంగా జయిస్తారు. మరికొందరు మాత్రం తట్టుకోలేకపోతుంటారు. ఇలా తట్టుకోలేని వారే గుండెజాబ్బులకు.. ఇద్దరు వ్యాధులకు గురవుతూ ఉంటారు. అయితే మిగతా వారిలో ఎందుకు రావడం లేదు? అన్న సందేహం కూడా వస్తుంది. వారు చేసే వ్యాయామం లేదా చేసే పనులు.. వల్ల వారికి ఈ సమస్య ఉండకపోవచ్చు. అంతేకాకుండా ప్రతి విషయాన్ని పెద్దగా హైరానా పడకుండా.. ఇలాంటి టెన్షన్ లేకుండా పూర్తి చేయడమే వారు ఈ అనారోగ్యానికి గురికాకుండా ఉండడానికి కారణం అవుతుంది.

ఉదాహరణకు ప్రతిరోజు ఎన్నో రకాల పనులు ఉంటాయి. కానీ ప్రతి ఒక్క పనిని పూర్తి చేయాలని ఒత్తిడితో కలిగి ఉంటారు. ఇలాంటి ఒత్తిడిని ఏర్పాటు చేసుకోకుండా ఒక రోజులో ఉన్న పనులను మూడు విభాగాలుగా విభజించుకోవాలి. వీటిలో అత్యవసరమైనవి.. అవసరం ఉన్నవి.. అవసరం లేనివి.. ముందుగా

అత్యవసరం ఉన్నవి పూర్తి చేసుకోవాలి. తర్వాత అవసరం ఉన్నవి చేయాలి. అవసరం లేనివి సమయం ఉంటే తప్ప వాటి జోలికి వెళ్ళకూడదు. చాలామంది ఏ అవసరం ఉన్నవి లేనివి.. అన్ని పనులు కలగలిపి చేయడం వల్ల అత్యవసర పనులను దూరం పెడుతున్నారు. ఆ పనులు పూర్తికాక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఇలా ఒత్తిడికి గురైన వారు తొందరగా జబ్బుల బారిన పడుతున్నారు.ఈ ఒత్తిడి తగ్గించుకోవాలని కొందరు మద్యపానం, ధూమపానం వంటివి అలవాటు చేసుకుంటున్నారు. ఈ అలవాటు వ్యసనంగా మారి మరోరకంగా అనారోగ్యానికి గురవుతుంటారు. అయితే సాధారణంగా తీవ్ర ఒత్తిడి కలిగిన వారిలో నాడీ వ్యవస్థ దెబ్బతీసి దీర్ఘకాలిక వ్యాధులు ఏర్పడే అవకాశం ఉంటుంది. తీవ్ర ఒత్తిడితో కలిగి ఉన్నవారు ఏకాగ్రతను కోల్పోతారు. ఏ పని పూర్తి చేయడానికి మనసు ఒప్పదు. జ్ఞాపక శక్తి తగ్గుతుంది. నిర్ణయం తీసుకోవడంలో తడపడతారు.

# దీని బదులు ఫోన్ లో జంగిల్ బుక్ మోగ్లీ చూడడం బెటర్






సుమ రాజీవ్ కనకాల తనయుడు రోషన్ బబుల్ గమ్ సినిమాతో హీరోగా తెలుగు చిత్రసీమకు పరిచయం అయ్యాడు. తాజాగా 'మోగ్లీ' అనే సినిమాతో రోషన్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కలర్ ఫోటో సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకుడు కావడం, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద సంస్థ నిర్మించడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో కొంత మేరకు ఆసక్తి నెలకొంది. ఈ మోగ్లీ ఆడియన్స్ ను మెప్పించిందా లేదా అనేది రివ్యూ లో చూద్దాం.ఈ మోగ్లీ కథ ప్రధానంగా పార్వతీపురం అనే ఊరిలో జరుగుతుంది. మురళికృష్ణ(రోషన్) తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథ అవుతాడు. ఈ మురళికృష్ణనే అందరూ మోగ్లీ అని పిలుస్తుంటారు. అంతేకానీ జంగిల్ బుక్ మోగ్లీతో ఇతనికి ఎలాంటి చుట్టరికమూ లేదు. మన మోగ్లీ ధ్యేయం ఒకటే.. అదేంటంటే తన తండ్రిలాగా పోలీసు కావడం. ఇదిలా ఉంటే మోగ్లీ ఉంటున్న ఊరికి ఒక సినిమా యూనిట్ వస్తుంది. అదే యూనిట్ లో మెంబర్ అయిన జాస్మిన్ ఒక బధిరురాలు. ఈ సినిమాలోనే డూప్ గా పనిచేయడానికి వెళ్ళిన మోగ్లీ తనను కలవడం, ప్రేమలో పడడం చకచకా జరుగుతాయి.అంతా స్మూత్ గా ఉంటే కథ ముందుకు కదలదు కాబట్టి విలన్ క్రిస్టోఫర్ నోలన్(బండి సరోజ్ కుమార్) పాత్ర ఎంట్రీ ఇస్తుంది. ఇతను పేరుకి పోలీసే కానీ నిజానికి ఒక వ్యభిచారి, సైకో. ఏ ఆడపిల్లపైనైనా కన్ను పడితే ఆ పిల్ల జీవితం నాశనమే. అలాంటి క్రిస్టోఫర్ నోలన్ రెండు కళ్ళు.. మాట్లాడలేని, వినలేని జాస్మిన్ పై పడతాయి. ఇలాంటి సైకో నుంచి హీరో హీరోయిన్ లు ఎలా తప్పించుకున్నారు? విలన్ అంతు ఎలా చూశారు అన్నది మిగతా కథ. కథ వింటుంటే మీకు జయం గుర్తువస్తే మీకు సినిమాలలో మంచి నాలెడ్జి ఉన్నట్టే.. కీప్ ఇట్ అప్ గైస్. ఇప్పుడే అనుకున్నట్టు జయంలో లాగే ఇక్కడా బలమైన, క్రూరమైన విలన్. అయితే గోపీచంద్ ప్లేసులో బండి సరోజ్ కుమార్. ఎంట్రీ సీన్ తోనే తను ఎలా అమ్మాయిలను లొంగదీసుకుంటాడో, ఎలా అనుభవిస్తాడో క్లియర్ గా చెప్పాడు దర్శకుడు. నిజానికి హీరో రోషన్ కంటే ఎక్కువ ఎలివేషన్, బిల్డప్ అంతా సరోజ్ కుమార్ కే దక్కింది. స్ట్రాంగ్ విలన్ ఉండడం ఎప్పుడూ కథకు మంచిదే కానీ సినిమాలో ప్రధాన పాత్రలతో ప్రేక్షకులు కనెక్ట్ అయినప్పుడు మాత్రమే సినిమాకు ప్రయోజనం. అలా కనెక్ట్ కాలేనప్పుడు విలన్ పాత్ర ఎలా ఉన్నా ఎటువంటి ఉపయోగం లేదు. ఫస్ట్ హాఫ్ కొంతమేరకు ఓకె అనిపించినా సెకండ్ హాఫ్ మాత్రం పూర్తిగా గాడితప్పింది. ముఖ్యంగా రామాయణం లో వనవాసం ప్రేరణతో పెట్టిన ఎపిసోడ్ లో రోషన్, సాక్షి, వైవా హర్ష అడవిలో ఉండడం, వాళ్ళ ఆచూకీ తెలుసుకోవడానికి విలన్ డ్రోన్స్ పంపించడం మరీ ఓవర్ గా ఉంది. పాత సినిమాల తరహాలో సహజత్వానికి దూరంగా ఉండే డైలాగులు, ఫోర్స్డ్ సీన్స్ వల్ల ఎక్కడా ప్రేక్షకులకు రిలీఫ్ అనేది ఉండదు. ఈ నీరసానికి తోడు నేపథ్య సంగీతం కూడా వీక్ గా ఉండడంతో ప్రేక్షకులు ఎప్పుడెప్పుడు సినిమాకు శుభం కార్డ్ వేస్తారా అని ఎదురు చూసే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే ఈ సినిమా నిడివి రెండు గంటల నలభై నిముషాలు. అంత సేపు ఆడియన్స్ ఫోన్ చూసుకోకుండా, సిగరెట్ బ్రేక్ తీసుకోకుండా కూర్చోబెట్టాలంటే స్క్రీన్ ప్లే, నరేషన్ అంతా గ్రిప్పింగ్ గా ఉండాలి. కనీసం నీరసంగా ఉండే సీన్లను ఎడిట్ చేసినా ప్రేక్షకులకు కొంత రిలీఫ్ దక్కేది.సినిమా రైటింగ్ పాత సినిమాలా మూస తరహాలో ఉంది. ఈ తరం ప్రేక్షకులకు చాలా దూరంలో ఉండిపోయింది. నిజానికి ఇలాంటి సినిమాలకు సంగీతం అద్భుతంగా ఉండాలి, మనసుని తాకే పాటలు ఉండాలి. కానీ సంగీతం యావరేజ్ గా ఉండడంతో ఆ ఫీల్ పూర్తిగా మిస్ అయింది. నెక్స్ట్ ఏం జరుగుతుందో తెలిసిపోయేలా సీన్స్ ఉన్నపుడు సంగీతం కూడా నీరసంగా వాటికి తోడవడంతో ప్రేక్షకులు ఫోన్ తీసి వాట్సాప్ చెక్ చేసుకోక తప్పని పరిస్థితి కల్పించారు మేకర్స్. ఎడిటింగ్ కూడా వీక్ గా ఉంది. రిపీట్ సీన్స్, అనవసరమైన సీన్స్ ను నిర్దాక్షిణ్యంగా కత్తెర వేసి ఉంటే ప్రేక్షకులకు కాస్తైనా ఊరట దక్కేది. దర్శకుడు సందీప్ రాజ్ ఈ సినిమాలో మాత్రం తన ప్రతిభ చూపించలేకపోయాడు. రోషన్ నటన పరవాలేదు కానీ హీరో పాత్ర కంటే నటనకు విలన్ పాత్రలో నటించిన సరోజ్ కుమార్ ఎక్కువ స్కోప్ దక్కింది. సరోజ్ కుమార్ నటన కూడా బాగుంది కానీ ఎమోషనల్ కనెక్ట్ లేకపోవవడం తో అది కూడా ఒక దశలో ఎక్కువైనట్టు అనిపిస్తుంది. జాస్మిన్ పాత్రలో నటించిన సాక్షి తన హావ

# అండర్ 19 ఆసియా కప్ లో ఓటమి.. బిసిసిఐ సీరియస్.






అండర్ 19 ఆసియా కప్ లో టీమిండియా ఫైనల్ లో పాకిస్తాన్ చేతిలో ఓడిపోయింది. దాయాది దేశం చేతిలో ఓడిపోవడం సగటు భారత అభిమానికి ఏమాత్రం మింగుడు పడడం లేదు. పాకిస్తాన్ చేతిలో ఇటీవల కాలంలో అండర్ 19 భారత జట్టు ఓడిపోవడం ఇది రెండవసారి. మొదటి ఓటమిని ఏదో దురదృష్టవశాత్తు జరిగిందని అందరూ అనుకున్నారు. కానీ రెండవసారి, అది కూడా భారత జట్టు ఫైనల్ మ్యాచ్లో ఓడిపోవడం ఏమాత్రం సహేతుకంగా లేదు.ఆసియా కప్ లో ఆయుష్ నాయకత్వంలో టీమిండియా అద్భుతంగా ఆడింది. వరుసగా అన్ని మ్యాచ్లు గెలిచింది. కానీ ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ చేతిలో దారుణంగా 191 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమిని బీసీసీఐ ఏమాత్రం ఒప్పుకోవడం లేదు. అంతేకాదు అండర్-19 జట్టు ప్రదర్శన పట్ల సోమవారం అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఆన్లైన్లో జరిగిన మీటింగ్లో బోర్డు పెద్దలు తీవ్రంగా స్పందించారు. జట్టు ఆట తీరుపట్ల కచ్చితంగా సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఫైనల్ మ్యాచ్లో వైభవ్ సూర్య వంశీ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. కానీ అతడు ఔట్టిన తర్వాత మిగతా బ్యాటర్లు ఒక్కసారిగా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయారు. పాకిస్తాన్ బౌలర్ల ముందు తలవంచారు.అండర్ 19 జట్టులో మార్పులు కచ్చితంగా కావాలని.. తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందని బోర్డు పెద్దలు అభిప్రాయ పడినట్టు తెలుస్తోంది. ఫైనల్ మ్యాచ్లో భారత బౌలర్లు తేలిపోవడం బోర్డు పెద్దలను తీవ్రమైన కలతకు గురి చేస్తోంది. అందువల్లే జట్టు ఆట తీరు పట్ల సమీక్ష అవసరమని బోర్డు పెద్దలు ప్రతిపాదించారు. దీనికి తోడు జనవరిలో అండర్ 19 ప్రపంచకప్ మొదలవుతుంది. అందువల్లే బోర్డు పెద్దలు ఆసియా కప్ ను ఏమాత్రం తేలికగా తీసుకోవడం లేదు. ప్లయర్లు తమ లోపాలను సవరించుకోవాలని బోర్డు పెద్దలు పదే పదే చెప్పినట్టు తెలుస్తోంది. ఆన్లైన్లో జరిగిన ఈ మీటింగ్ కు కెప్టెన్ ఆయుష్, కోచ్ హృషికేష్ హాజరయ్యారు.మరోవైపు ఫైనల్ మ్యాచ్లో వైభవ్, ఆయుష్ హద్దులు దాటారు. పాకిస్తాన్ ప్లేయర్ అలీ బౌలింగ్లో వీరిద్దరూ అవుట్ అయ్యారు. అవుట్ అయిన తర్వాత ఆయుష్, వైభవ్ పాకిస్తాన్ బౌలర్ పై నోరు పారేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై ఐసీసీ ఆయుష్, ప్రధాన కోచ్ వివరణ కోరేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ఐసీసీ కి ఫిర్యాదు చేస్తామని పిసిబి చీఫ్ నక్వీ ప్రకటించారు.

# శ్రీలంకతో టి20 సిరీస్.. అందరి దృష్టి స్మృతి పైనే!

టీమిండియా వన్డే వరల్డ్ కప్ సాధించిన తర్వాత.. కొద్దిరోజులు గ్యాప్ తీసుకుంది. మళ్లీ ఇప్పుడు మైదానంలోకి అడుగు పెట్టబోతోంది. వన్డే వరల్డ్ కప్ సాధించిన ఉత్సాహంలో ఉన్న భారత మహిళల జట్టు ప్రతిష్టాత్మకమైన శ్రీలంక సిరీస్ కు సిద్ధమైంది. ఈ సిరియస్ లో టీమిండియా, శ్రీలంక జట్లు 5 t20 మ్యాచులు ఆడతాయి. తొలి మ్యాచ్ విశాఖపట్నం వేదికగా జరగనుంది. టీమ్ ఇండియాకు హర్మన్ ప్రీత్ సారథ్యం వహిస్తుంది.వన్డే వరల్డ్ కప్ సాధించిన ఉత్సాహంలో ఉన్న టీమిండియా.. శ్రీలంకతో జరిగే టి20 సిరీస్ లో కూడా అదే జోరు కొనసాగించాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే టీమ్ ఇండియా ప్లేయర్లు మైదానంలో తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. వన్డే వరల్డ్ కప్ సాధించిన తర్వాత మైదానంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ప్రేక్షకుల మద్దతు టీమిండియా ప్లేయర్లకు భారీగానే ఉండే అవకాశం ఉంది. ఇదే వేదికగా



వన్డే వరల్డ్ కప్ లో భారత మహిళల జట్టు మ్యాచ్ ఆడింది.. ఫలితం సంగతి ఎలా ఉన్నప్పటికీ.. భారత క్రికెటర్లకు స్థానిక ప్రేక్షకుల మద్దతు విపరీతంగా లభించింది. దీనికి తోడు ఏపీ ప్రభుత్వం కూడా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో క్రికెటర్లు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీలంక జట్టుతో ఐదు టి20 మ్యాచ్ సిరీస్ ను విశాఖపట్నం వేదిక నుంచి టీమిండియా మొదలుపెట్టనుంది. ఈ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు టికెట్లు అమ్ముడుపోయాయని విశాఖపట్నం మైదానం నిర్వాహకులు పేర్కొంటున్నారు.